క్లుప్తంగా

నేడు గణతంత్ర దినోత్సవం

అరకులోయ రూరల్: మండల కేంద్రం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఉదయం 9గంటలకు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో వెంకటేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు.అధికారులు పాల్గొవాలని కోరారు.

సీఐగా వెంకటరమణ బాధ్యతల స్వీకరణ



కొయ్యూరు: సీఐగా పి.వెంకటరమణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో డీటీసీ సీఐగా పని చేస్తున్న అతనిని కొయ్యూరు బదిలీ చేస్తూ విశాఖ రేంజ్ డీఐజీ ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామన్నారు. సీఐ వెంకటరమణను మంప, కొయ్యూరు ఎస్ఐలు లోకేష్‌కుమార్, రామకృష్ణ అభినందించారు. మంపకు అదనపు ఎస్ఐగా బి.దేముడును నియమించారు. ఆయన కూడా గురువారం బాధ్యతలు స్వీకరించారు.

30న ఆధ్యాత్మిక గురువు రవిశంకర్ విశాఖ రాక



కొయ్యూరు: ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ ఈనెల 30న విశాఖ రానున్నట్టు ఏఓఎల్ మండల ప్రతినిధి జె.వి.గిరిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ తరపున యోగా, ధాన్యం, వ్యక్తిత్వ వికాసం తదితర కార్యక్రమాల నిర్వహణతో పాటు ఏజెన్సీలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఆస్పత్రుల్లో ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు పంపిణీ చేసినట్టు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ చేయూత ఇచ్చిందన్నారు. ఈ మేరకు విశాఖలో రవిశంకర్‌కు ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేయనున్నట్టు తెలిపారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయమందిస్తున్న స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చంద్రకిరణ్

చింతపల్లిరూరల్: చెన్నైలో ఈనెల 27, 28 తేదీల్లో జరగనున్న జాతీయ కరాటే క్యాంపునకు హాజరవుతున్న విద్యార్థులకు ఆర్థిక సాయం అందించినట్టు లోకులగాంధీ ట్రస్టు అధ్యక్షుడు లోకుల చంద్రకిరణ్ తెలిపారు. స్థానిక కొపుకాన్ కరాటే క్లబ్ తరపున క్యాంపునకు హాజరుకానున్న విద్యార్థులకు రూ.5వేలను కోచ్ ఇన్‌స్ట్రక్టర్ బాకూరు పాండురాజుకు అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ లోకుల రమేష్, మురళీకృష్ణ, నాయుడు పాల్గొన్నారు.

జీసీసీ గొడౌన్ ఇన్‌చార్జిగా సింహాచలం రాజు



జి.మాడుగుల: జీసీసీ అధ్వర్యంలో గల మండల స్థాయి స్టాక్ పాయింట్ (ఎంఎల్ఎస్), డీఆర్ గొడౌన్ ఇన్‌చార్జిగా మత్స్యరాస సింహాచలంరాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు స్థానిక డీఆర్ డిపోలో సేల్స్‌మెన్‌గా పనిచేశారు. ఇక్కడ గొడౌన్ ఇన్‌చార్జి కొండబాబు బదిలీపై వెళ్లడంతో ఆయా బాధ్యతలను సింహాచలం రాజుకు అప్పగిస్తూ జీసీసీ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీ పోస్టులకు దరఖాస్తులు

చింతపల్లిరూరల్: మండలంలో మూడు అంగన్వాడి పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఐసీడీఎస్ సీడీపీవో రమణి తెలిపారు. చిట్రాలగొప్పు, పెద్ద అంతర్ల, చెరువువీధి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీ ఉన్న పోస్టులకు అర్హత కలిగిన వారు ఫిబ్రవరి 10వ తేదీ లోగా దరఖాస్తులను ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఐసీడీఎస్ కేంద్రంలో సిబ్బందిని సంప్రదించాలని కోరారు.



అరకులోయలో అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ వేణుగోపాల్



హుకుంపేటలో సీనియర్ సిటిజన్‌లను సన్మానిస్తున్న తహసీల్దార్ రాజ్యలక్ష్మి తదితరులు



ముంచంగిపుట్టులో సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న తహసీల్దార్ నర్సమ్మ, నేతలు



జీకే వీధిలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ ప్రసాద్

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

- ఘనంగా ఓటర్ల దినోత్సవం
- ఓటు హక్కుపై అవగాహన
- వాడవాడలా ర్యాలీలు

అరకులోయ రూరల్: జాతీయ ఓటరు దినోత్సవాన్ని అల్లూరి జిల్లాలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. వాడవాడలా ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. ఓటు ప్రాధాన్యతను గ్రామస్తులకు వివరించారు. ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ సిటిజన్‌లను సత్కరించారు. పలుచోట్ల ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఓటరు కార్డులు అందజేశారు.కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రిన్సిపాళ్లు, విద్యావేత్తలు తదితరులు మాట్లాడుతూ ఓటు ఆవశ్యకతను వివరించారు. ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటును ఉపయోగించడం సామాజిక బాధ్యత అని చెప్పారు.18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు మూల స్తంభం అని అభివర్ణించారు. రానున్న ఎన్నికల్లో ఓటు వేసేందుకు అందరూ సిద్ధం కావాలన్నారు.నిస్వార్థంగా ఓటు హక్కు వినియోగంచుకొంటాం అంటూ ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.

అరకులోయలోని కాలేజీల్లో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, ప్రిన్సిపాళ్లు భరత్‌కుమార్ నాయక్, రామకృష్ణ పాల్గొన్నారు.

అనంతగిరి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దారరాంబాయి, డీటీ మాణిక్యం, ఆర్ఐ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: రెవెన్యూ శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ నర్సమ్మ, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, సీడీపీవో వరహాలమ్మ, వీఆర్వోలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలోని జరిగిన కార్యక్రమంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. తహసీల్దార్ రాజ్యలక్ష్మి, డీటీలు కృష్ణారావు, రామ్మూర్తి, ఆర్ఐ సీతమ్మ, మండల పార్టీ గౌరవ అధ్యక్షుడు చినసత్యం, ఎంపీటీసీ సభ్యురాలు రమ, వీఆర్వో కొండబాబు, సచివాలయం కన్వీనర్ సూరిబాబు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.ఎల్.వి.ప్రసాద్, డిటీ కుమారస్వామి, ఆర్ఐ మహాదేవ్, ఈవోపీఆర్డీ పాపారావు, వీఆర్వోలు వీఆర్ఏలు పాల్గొన్నారు.

కొయ్యూరు: స్థానిక కేజీబీవీలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ తిరుమలరావు, ఎస్‌వో పరిమళ, వీఆర్వో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలో జరిగిన కార్యక్రమంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. తహసీల్దార్ శ్రీమన్నారాయణ, సర్పంచ్ కె.అక్కమ్మ, డీటీలు వీరభద్రరావు, రాంబాబు, ఆర్ఐ జిలానీ భాషా, ఎంఈవో టి.మల్లేశ్వరరావు, హెచ్ఎంలు ఝాన్సీ హేన్సన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎటపాక: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ టి.పృథ్వీ, పంచాయతీ కార్యదర్శి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ కె.అనసూయ, పంచాయతీ కార్యదర్శి సురేష్, వీఆర్‌వో వెంకన్న పాల్గొన్నారు.

వై.రామవరం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్.శ్రీనివాసరావు, డీటీ సుధాకర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ తాతారెడ్డి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: మండలంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ కారం సుబ్బారావు, ఎంఈవో–2 వెంకటేశ్వర్లు, ఆర్ఐ దారయ్య, వీఆర్వో రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: ఇందుకూరుపేటలో తహసీల్దార్ సత్యనారాయణ, డీటీ రామకృష్ణ, వీఆర్వో శివ, హెచ్ఎం ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.శ్రీధర్, ఎంఈవో వి.వి.లక్ష్మీనారాయణ, ఏఎస్‌డీఎస్ సంస్థ డైరెక్టర్ గాంధీబాబు, హెచ్ఎంలు సీహెచ్.బాబూరావు, ఉపాధ్యాయులు శిరమయ్య, వెంకటలక్ష్మి , పిడి అనీల్ పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ వై.వి.సుబ్రహ్మణ్యాచారి పాల్గొన్నారు.



చింతూరులో సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న అధికారులు



గంగవరంలో ర్యాలీలో పాల్గొన్న తహసీల్దార్ శ్రీమన్నారాయణ తదితరులు



ఎటపాకలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ పృథ్వీ



వై.రామవరంలో సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు



అనంతగిరిలో విద్యార్థుల ర్యాలీ



కొయ్యూరులో మాట్లాడుతున్న తహసీల్దార్ తిరుమలరావు



రాజవొమ్మంగిలో స్థానికులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు



వీఆర్ పురం హస్కూల్‌లో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ శ్రీధర్



ఇందుకూరుపేటలో ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ



కూనవరం అవగాహన ర్యాలీ

మహిళలకు ఆర్థిక భరోసా



జడ్డంగిలో డ్వాక్రా సంఘ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు



కార్యక్రమానికి తరలివచ్చిన మహిళలు

రాజవొమ్మంగి: మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ అన్నారు. మండలంలోని జడ్డంగి జిల్లా పరిషత్ ఆవరణలో రూ. 2.7 కోట్ల ముఖ విలువ గల 4వ విడత ఆసరా చెక్కును మహిళ స్వయం సహాయ సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు టీడీపీ హయంలో చంద్రబాబు డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేస్తానని మోసం చేస్తే.. నేడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలో దాదాపు రూ. 80 కోట్లకు అక్కచెల్లెమ్మలను రుణాల నుంచి విముక్తులను చేశారన్నారు.

ఒక్క ఆసరా పథకమే కాకుండా జగనన్న ప్రభుత్వం మండలంలో దాదాపు రూ. 175 కోట్లతో అమలు చేసిన నవరత్నాలు, తదితర సంక్షేమ పథకాల అమలుతీరు వివరించారు. రానున్న రోజుల్లో మహిళలు, పేదల పక్షపాతి అయిన మన జగనన్న మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తారని, మన జగన్‌మోహన్‌రెడ్డి పాలనను కోరుకొంటూ, మరోసారి సీఎంగా ఎన్నుకొందాం అంటూ పిలుపునిచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టీడీపీ నేతలు మోసపూరిత వాగ్దానాలు చేస్తారని నమ్మవద్దన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొనే మన జగనన్న పాలనే మనకు కావాలని పిలుపునిచ్చారు. ఆసరా చెక్కు పంపిణీకు వచ్చిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. మండల పార్టీ అధ్యక్షుడు శింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేష్‌రాజు, వైస్ ఎంపీపీ రాజేశ్వరి, సర్పంచ్‌లు మురళీకృష్ణ, శివ, చంద్రుడు, శుభలక్ష్మి, వెంకటలక్ష్మి, ఆదిరాజు, గణలక్ష్మి, సత్యవతి, ఎంపీడీఓ విజయ రంగారావు, ఏపీడీ శ్రీనివాసరావు, ఏపీఎం ఆదినారాయణ, సీసీ పూర్ణిమ, నాయకులు జాన్‌బాబు, దుర్గాప్రసాద్, వెంకటరమణ, అధికారి సత్యన్నారాయణ, శాంతకుమారి, రవి, సీఐ స్వామి నాయుడు, ఎస్ఐ రఘునాథరావు తదితరులు పాల్గొన్నారు.

తులసీ తీర్థానికి భారీ ఏర్పాట్లు

యలమంచిలి రూరల్ : ఆడారి తులసీరావు జ్ఞాపకార్థం యలమంచిలి పట్టణానికి సమీపంలో ఉన్న సొంత వ్యవసాయక్షేత్రంలో వచ్చే నెల 1న తులసీ తీర్థం నిర్వహించనున్నట్టు విశాఖ డెయిరీ చైర్మన్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి చెప్పారు. మొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ తీర్థాన్ని భారీ ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు వారు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం సాయంత్రం యలమంచిలి తులసీనగర్‌లో తులసీరావు కుటుంబీకులు, విశాఖ డెయిరీ డైరెక్టర్లు విడుదల చేశారు. ఆడారి తులసీరావు స్వర్గస్తులై ఏడాది పూర్తయిన సందర్భంగా యలమంచిలిలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో ఉన్న తులసీ ఘాట్ వద్ద 7 అడుగుల తులసీరావు కాంస్య విగ్రహాన్ని అదేరోజు ఆవిష్కరిస్తారు. తీర్థంలో భాగంగా జిల్లా స్థాయి ఎడ్ల పందాలు, పలురకాల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తులసీరావు కుటుంబీకులు చెప్పారు. ఎడ్ల పందాల్లో విజేతలకు సుమారు రూ.1.50 లక్షల నగదు బహుమతులు ఇవ్వనున్నారు. ఈ తీర్థాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు. తులసీరావు సతీమణి జయలక్ష్మి, విశాఖ డెయిరీ డైరెక్టర్లు గేదెల సత్యనారాయణ, రెడ్డి రామకృష్ణ, కాటమయ్య, శీరంరెడ్డి సూర్యనారాయణ, ఆడారి వెంకట్ పాల్గొన్నారు.

కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు



కోతులను వ్యాన్‌లో తరలిస్తున్న సిబ్బంది

రంపచోడవరం: రంపచోడవరం కోతులను పట్టుకునేందుకు స్పెషల్ డ్రైవ్ కొనసాతుందని సర్పంచ్ మంగా బొజ్జియ్య తెలిపారు. ఇప్పటికే స్థానిక సంతమార్కెట్, తదితర చోట్ల కోతులను పట్టుకొని అటవీ ప్రాంతాల్లో తరలించినట్టు చెప్పారు. ముత్తాదారమ్మ వీధిలో 1400 కోతులను పట్టుకున్నట్టు తెలిపారు. కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు.

అనారోగ్యంతో బాలిక మృతి

కొయ్యూరు: మండలంలోని బట్టపనుకులు గ్రామానికి చెందిన సెగ్గె వరలక్ష్మీ(14)దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. వై.ఎస్.పాకల బాలికల పాఠశాలలో చదువుతున్న ఆమె రెండు సంవత్సరాలుగా అనారోగ్యంతో పాఠశాలకు వెళ్లడం లేదు. గురువారం ఇంటి వద్ద తీవ్ర అస్వస్థకు గురై ఆస్పత్రికి తీసుకొని వెళ్లేలోపే మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

సీఎం జగన్ సభకు తరలిరండి



డుంబ్రిగుడలో మాట్లాడుతున్న నాయకులు



హుకుంపేటలో మాట్లాడుతున్న ఎంపీపీ రాజుబాబు



పెదబయలులో నాయకులు సమావేశం



ముంచంగిపుట్టులో ప్రచారం చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, నేతలు

హుకుంపేట/డుంబ్రిగుడ/ముంచంగిపుట్టు/పెదబయలు: విశాఖలో ఈనెల 27వ తేదీన జరగనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభపై గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా హుకుంపేట, డుంబ్రిగుడ, ముంచంగిపుట్టు, పెదబయలు ప్రాంతాల్లో గురువారం జరిగిన సమావేశాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడారు. సభకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హుకుంపేటలో ఎంపీపీ కూడా రాజుబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ఎం.విశ్వేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. డుంబ్రిగుడలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఆనందరావు, సర్పంచ్ నాగేశ్వరరావు, వెంకటరావు, నాయకులు గజపతి, నాయుడు, సింహాచలం, నాగేశ్వరరావు, పరశురాం, తుమ్‌నాథ్ పాల్గొన్నారు. ముంచంగిపుట్టులో మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, సర్పంచ్ రమేష్, మాజీ జెడ్పీటీసీ పద్మ, నేతలు జయదేవ్, సన్యాసిరావు, తిరుపతి, పులిరాజు పాల్గొన్నారు. ముంచంగిపుట్టులో ఎంపీపీ బొండా వరహాలమ్మ, నియోజకవర్గ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, సర్పంచ్‌లు వెంకటరావు, లోయిదాసు, మత్స్యరాజు, నాయకులు చిన్నారావు, చంద్రుబాబు, సుందరరావు, కాసులమ్మ, ప్రకాశరావు, ప్రసాద్, సుభాష్ చంద్ర, వినోద్ బాలయ్య దొర, నల్లన్న పాల్గొన్నారు.

నేడు గ్రామాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పర్యటన

రంపచోడవరం: మండలంలోని శుక్రవారం ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు పర్యటిస్తున్నట్టు పార్టీ నాయకుడు తోట రాజేశ్వరరావు తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం 10గంటలకు బందపల్లి- పెద్ద కోరుమిల్లి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారని, అనంతరం బొలకొండ, మడిచర్లలో గ్రామ సచివాలయాలను ప్రారంభిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు పెద్ద గెద్దాడలో ఆశ్రమ పాఠశాల శంకుస్థాపన కార్యక్రమం పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు తరలిరావాలని కోరారు.

బాధితులకు అండగా ప్రభుత్వం



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

రాజవొమ్మంగి: మండలంలోని పలువురికి సీఎం రిలీఫ్ నుంచి వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ అందజేశారు. మండలంలోని జడ్డంగిలో ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో లాగరాయి లాగరాయి గ్రామానికి చెందిన ముర్ల లక్ష్మికి సీఎం రిలీఫ్ ఫండ్‌నుంచి మంజూరైన రూ.లక్ష చెక్కును ఇచ్చారు. ముంగారి బుల్లెమ్మ, అప్పారావు తదితరులకు చెక్కులను అందజేశారు. ఈ నాలుగున్నరేళ్లలో మండలంలోని పలు బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 2 కోట్లు విడుదల అయినట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. సీఎం జగనన్న మనస్సున్న మారాజు అని అభివర్ణించారు.

ప్రజా సేవలకు ప్రాధాన్యం



ఎంపీడీవోను కలసిన గ్రామ సచివాలయాల మండల యూనియన్ నేతలు

వై.రామవరం: నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఎల్.యాదగిరేశ్వరరావును మండల సచివాలయాల యూనియన్ నేతలు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ అందరూ సమష్టిగా పనిచేసి, అభివృద్ధిని సాదిద్దామన్నారు. సచివాలయ సిబ్బంది ప్రజా సేవలకు ప్రాధాన్యమివ్వాలన్నారు. చివాలయ వ్యవస్థకు, దాన్ని స్థాపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికు మంచి పేరు తేవాలని సూచించారు. యూనియన్ ప్రతినిధులు శ్రీనివాసుదొర, నాగిరెడ్డి, భార్గవచరణ్, లోవకుమారి, జాయింట్ వెంకటరమణారెడ్డి, విఘ్నేష్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.